www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -94 గురువారం 3 జులై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## కార్పోరేట్ ఆస్పత్రులతో పోటిగా

# ప్రభుత్వాసుపత్రులు

### హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి

- కార్పోరేట్ ఆస్పత్రులతో పోటిగా ప్రభుత్వాసుపత్రులు
- బంజారాహిల్స్‌లో ఎఐజి ఆస్పత్రిని ప్రారంభించిన సిఎం
- నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన రేవంత్





**హైదరాబాద్,జులై2ప్రజావినికిడి:**వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడు తూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణ మన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మాని యా ఆసుపత్రిని నిర్మించబోతు న్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు.

మిగతావి 2లో

## మృతుల కుటుంబాలకు

# కోటి పరిహారం

- అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం
- క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే
- ప్రమాదంలో 40 మంది మృతి..33మందికి గాయాలు
- ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం
- కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన



**హైదరాబాద్,జులై2ప్రజావినికిడి:** పాశమై లారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయపడినట్లు పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరఫున కంపెనీ సెక్రటరీ వివేక్

మిగతావి 2లో

# మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

### - జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల జాతర



**ములుగు,జులై2ప్రజావినికిడి:** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం మహాజాతర తేదీలు ఖరారయ్యాయి. 2026, జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు (నాలుగు రోజుల పాటు) జాతర జరుగనుందని పూజారుల సంఘం ప్రకటించింది. సమ్మక్క-సారలమ్మ పూజారుల సంఘం 2026

మిగతావి 2లో

## దేశానికి మోడల్‌గా తెలంగాణ

# డిజాస్టర్ మేనేజిమెంట్

- తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ
- దీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
- రెవెన్యూ,సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి



**హైదరాబాద్,జులై2ప్రజావినికిడి:**ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్యస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ

మిగతావి 2లో



# తెలంగాణలో విస్తారంగా వర్షాలు

### - అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

**హైదరాబాద్‌జులై2ప్రజావినికిడి:**తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రెండురోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం సైతం పడనుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో మంగళవారం ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. విత్తనాలు వేసి వర్షం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న రైతులకు ఇది శుభవార్త అనే చెప్పాలి. ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్,

మిగతావి 2లో

## బనకచర్లపై దుష్ప్రచారాలు

# ఆపండి

- అసెంబ్లీలో మేం చర్చకు సిద్ధం..మీరు సిద్ధమా..?
- సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్




**హైదరాబాద్,జులై2ప్రజావినికిడి:** బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు తాము రెడీ.. సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు సవాల్ విసిరారు. బనకచర్లపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామని అన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. . అసెంబ్లీలో బనకచర్లపై చర్చ జరుగుతున్నప్పుడు తమ మైక్ కట్ చేయకూడదని కోరారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ ద్రోహి.. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణ లు చేశారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్దాల వైరస్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. బయట వారికి సద్దులు

మిగతావి 2లో

# నాకు వేరే ఆప్షన్ లేదు..

### - సీఎం పదవిపై డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు..!



**కర్నాటక,జులై2ప్రజావినికిడి:**కర్నాటక ముఖ్యమంత్రి మార్పుపై ఇటీవల పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్నారనే ప్రచారం జరిగింది. అయితే, వార్తలకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెక్ పెట్టారు. డీకే శివకుమార్‌తో కలిసి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఐదేళ్లు తానే కర్నాటక ముఖ్యమంత్రిగా కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. ఇందులో ఎవరికి సందేహాలున్నాయని ప్రశ్నించారు. సీఎం మార్పుపై ప్రతిపక్ష పార్టీ బీజేపీ, జేడీఎస్ చేస్తున్న వ్యాఖ్యలను ఆయన

మిగతావి 2లో

# బిజెపి అధ్యక్ష ఎన్నికకు సమాయత్తం

### - పలు రాష్ట్రాల్లో పూర్తియన అధ్యక్షుల ఎన్నిక



**/న్యూఢిల్లీ,జులై2ప్రజావినికిడి:** బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నిక పక్రియ మరింత వేగవంతమైంది. ఇందులో భాగంగా 7 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలకు పార్టీ అధ్యక్షు లను బీజేపీ నియమించింది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మిజోరం, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ ఐలాండ్స్‌కు కొత్త అధ్యక్షులను నియమించింది. బీజేపీ సంఘటన్ పర్వ్ (ఆర్గనైజేషనల్ డ్రైవ్) రెండో దశలో భాగంగా మొత్తం తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. రాబోయే రెండు రోజుల్లో పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాల కొత్త అధ్యక్షులను ప్రకటించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## మృతుల కుటుంబాలకు కోటీ పరిహారం

(మొదటి పేజీ తరువాయి)

కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నారు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివేస్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపారు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు. కంపెనీ ఉద్యోగి యశ్వంత్ ఇచ్చిన కంప్లైంట్ తో కేసు నమోదయ్యింది. కంపెనీలో వాడుతున్న పాత మిషనరీ కారణంగా పేలుడు సంభవించినట్లు ఎఫ్ఐఆర్ లో పోలీసులు పేర్కొన్నారు.

## మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

మేడారం మహాజాతర తేదీలను ఖరారు చేసి దేవాదాయ శాఖకు పంపించింది. త్వరలోనే దేవాదాయ శాఖ దీనికి ఆమోదం తెలుపనుంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క-సారలమ్మల జాతర వచ్చే ఏడాది జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరుగనుండగా,28వ తేదీన కన్నెపల్లి నుంచి సారలమ్మ, 29వ తేదీన చిలకలగుట్ట నుంచి సమ్మక్క మేడారం గద్దెలకు చేరుకుంటారని పూజారుల సంఘం తెలిపింది. 30వ తేదీన భక్తులు సమ్మక్క-సారలమ్మలకు మొక్కులు చెల్లించుకుంటారు. ఇక 31వ తేదీన అమ్మవార్ల వనప్రవేశం ఈ జాతర ముగుస్తుందని పూజారుల సంఘం ప్రకటించింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ మేడారం మహాజాతరను నిర్వహిస్తుం టారు. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన ఈ మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలనుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు.

## తెలంగాణలో విస్తారంగా వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈరోజు వర్షాలు కురవనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30-40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీయనున్నాయి. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడనుంది. రాష్ట్రంలో ఉరుములతో కూడిన వర్షం పడనున్న నేపథ్యంలో జనాలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గార్లలో 85.3 మిమీ వర్షం కురిసింది. భద్రాద్రి జిల్లా బుర్గంపహాడ్‌లో 72.3 మిమీ, ఖమ్మం జిల్లా సింగరేణి ప్రాంతంలో 62 మిమీ వర్షం పడింది. జీహెచ్ఎంసీ పరిధిలోని సెంట్రల్ / సౌత్ సిటీలో మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. షేక్‌పేట 43.8 మిమీ, బంజారాహిల్స్ 43 మిమీ, ఖైరతాబాద్ 40 మిమీ, గన్‌ఫౌండ్రీ 37 మిమీ, మలక్‌పేట 37 మిమీ వర్షం కురిసింది.

## బిజెపి అధ్యక్ష ఎన్నికకు సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి)

దీంతో ఇంతవరకూ 28 రాష్ట్రాల్లో విజయవంతంగా అంతర్గత సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియకు కనీసం 19 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షుల ఎన్నిక తప్పనిసరి. ఉత్తరప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా వంటి కీలక రాష్ట్రాల్లో ఇంటర్నల్ ఎలక్షన్ పూర్తికాగానే బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలో ఎపికి మాధవ్, తెలంగాణకు రామచంద్రరావుల ఎన్నికైన సంగతి తెలిసిందే.

## నాకు వేరే ఆప్షన్ లేదు..

(మొదటి పేజీ తరువాయి)

కొట్టిపడేశారు. వారంతా పార్టీ అధిష్టానమా? ప్రశ్నించారు. డీకే శివకుమార్ మాట్లాడుతూ తనకు మరో ఆప్షన్ లేదని వ్యాఖ్యానించారు. తనను ముఖ్యమంత్రిని చేయాలని ఎవరికీ అడగలేదని.. నాయకత్వ మార్పు అంశంపై బహిరంగ ప్రకటనలు చేసే నాయకులకు నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. అందరూ కష్టపడి పని చేశారని, తనలాంటి లక్షలాది మంది కార్యకర్తలు పని చేశారని.. మనం మొదట వారి గురించి ఆలోచించాలన్నారు. సిద్ధ రామయ్యకు మద్దతు ఇవ్వడం తప్ప తనకు 'వేరే మార్గం' లేదని తెలిపారు. 'నా దగ్గర ఏ ఆప్షన్ ఉంది? నేను ఆయనకు మద్దతు ఇవ్వాలి. దానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. పార్టీ హైకమాండ్ ఏం చెప్పినా.. ఏం నిర్ణయించినా అదే జరుగుతుంది. నేను ఇప్పుడు ఏం చర్చించాలనుకోవడం లేదు. లక్షలాది మంది కార్యకర్తలు ఈ పార్టీకి మద్దతు ఇస్తున్నారు' అంటూ డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు.సిద్ధరామయ్య నాయకుడిగా ఉండడం పార్టీలో 'ఎలాంటి అసంతృప్తి' లేదని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. అయితే, ఇటీవల కర్నాటక ముఖ్యమంత్రిని మార్చబోతున్నట్లుగా వార్తలు వచ్చాయి. పలువురు ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలు సైతం ఇందుకు బలాన్ని చేకూర్చాయి.

## కార్పొరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

(మొదటి పేజీ తరువాయి)

పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్‌లటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహ ణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'వాతా వరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం అన్నారు.నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చే?స్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపో యానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమిషనర్ సృజన, సిపిడిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ముజమ్మల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బనకచర్లపై దుష్ప్రచారాలు ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

కడుతూ.. ఇంటి మనిషి కేసీఆర్‌పై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ .. హైదరాబాద్‌లో కాకుండా అమరావతి నుంచి ఇచ్చినట్లుందని విమర్శించారు. ఉత్తమ్ పీపీటీ.. ఏపీ సీఎం చంద్రబాబు తయారు చేశాడా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టలను అడ్డుకున్న విషయాన్ని పీపీటీలో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. అహంకారంతో మాట్లాడితే.. రేవంత్‌ను ప్రజలు పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి ఇంకా మర్చిపోలేకపోతున్నారని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. విభజన హామీల ముసుగులో ప్రజాభవన్ వేదికగా బనకచర్ల ఒప్పందం కుదిరిందని, ప్రజాభవన్ వేదికగా 2024 జులై 6వ తేదీన రేవంత్ తెలంగాణకు మరణశాసనం రాశారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపణలు చేశారు. సెప్టెంబర్ 23వ తేదీన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా బెజవాడ పోయి బజ్జీలు తిని బనకచర్లకు పచ్చజెండా ఊపారని విమర్శించారు. బీఆర్ఎస్ పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం బనకచర్లకు అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చచ్చిన పాము అయితే.. ఎందుకు తమపై విమర్శలు చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ పేరు ఎత్తకుండా ఒక్కసారైనా రేవంత్‌రెడ్డి ఉండగలరా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కాకుండా.. రేవంత్‌రెడ్డి ఇంకా ప్రతిపక్ష నేత మాదిరిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇరు రాష్ట్రాలు కూర్చుని ఆమోదయోగ్యంగా మాట్లాడుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని తేల్చిచెప్పారు మాజీ మంత్రి హరీష్‌రావు.÷ఖఆర్ఎస్ హయాంలో బనకచర్లపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మాజీ మంత్రి హరీష్‌రావు క్లారిటీ ఇచ్చారు. రేవంత్‌రెడ్డే సతీసమేతంగా ఉత్తమ్‌ను విజయవాడ పంపించారని ఆరోపించారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు కూడా గెలవలేదని.. అంతమాత్రాన ఆ పార్టీ చచ్చిన పాము అవుతుందా అని ప్రశ్నించారు. చచ్చిన పాము ముచ్చట్లు రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీకి చెప్పుకోవాలని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అబద్దాలేనని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం కాకుండా.. రాజకీయ ప్రయోజనాల కోసమే రేవంత్ మాట్లాడుతున్నారన్న ÷ర్ అయ్యారు. బనకచర్లపై మంత్రి ఉత్తమ్ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌కు ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను ఎందుకు పిలవలేదని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

## మరోమారు పాశమైలారానికి మంత్రి దామోదర

- మీనాక్షి, మహేశ్ కుమార్ గౌడ్‌ల రాక
- మంత్రిని నిలదీసిన బాధిత కుటుంబాలు

**హైదరాబాద్‌జులై2ప్రజావినికిడి:** సిగాచి పరిశ్రమ వద్దకు చేరుకున్న మంత్రి దామోదర రాజనర్సింహను బాధితులు నిలదీసారు. ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి బుధవారం ఉదయం ఘటనా స్థలికి చేరుకున్నారు. మంత్రి వెంట తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ప్రమాద స్థలిని వారు పరిశీలించారు. అయితే అధికారుల ముందు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. మంత్రి దామోదరతో బాధితులు వాగ్వాదానికి దిగారు. మూడు రోజులైనా తమ వారి ఆచూకీ చెప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు చేపడతామంటూ బాధితులను మంత్రి దామోదర రాజనర్సింహ సముదాయించారు.అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సిగాచి ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు 36 మృతదేహాలు లభ్యమయ్యాయని.. 13 మంది మిస్సింగ్‌లో ఉన్నారని తెలిపారు. 11 మంది మృతదేహాలను అప్పగించామన్నారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ వచ్చాక మిగిలిన మృతదేహాలను వాళ్ళ కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని అన్నారు. ప్రతిపక్షాలు దీన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని స్పష్టం చేశారు. కంపెనీ యజమాని అందుబాటులోకి వచ్చారని.. ఇప్పటికే కంపెనీపై కేసు నమోదు చేయించామన్నారు. మిగిలిన శిథిలాలు తొలగిస్తే మిగతా 11 మంది ఆచూకీ లభించే అవకాశం ఉందని మంత్రి దామోదర వెల్లడించారు. ఈ ఘటనను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సీరియస్‌గా తీసుకున్నారని రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. బాధితులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందని.. కంపెనీ నుంచి కూడా బాధితులకు నష్టపరిహారం అందజేసేలా చూస్తామని అన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే కమిటీ వేశామని మీనాక్షి తెలియజేశారు. ముఖ్యమంత్రి , మంత్రులు ఈ ఘటనపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.



క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తున్నామని చెప్పారు. మృతదేహాలను ప్రత్యేకంగా ఫ్రీజర్లలో మార్చురీలో భద్రపరిచామన్నారు. గాయపడిన వారికి కంపెనీ పరంగా ఆదుకుంటామన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మరోవైపు సిగాచి పరిశ్రమలో మూడోరోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. భారీ క్రేన్లు, జేసీబీలతో శిథిలాల తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. అయితే తమ వారి ఆచూకీ తెలియడంలేదంటూ ఘటనా స్థలిలో బంధువుల ఆందోళనకు దిగారు.

# ప్రతి విద్యార్థి ఇంటర్ పూర్తి చేయగలగాలి

- డ్రాపవుట్స్‌కు గల కారణాలను పరిశీలించండి
- చాకలి ఐలమ్మ వర్సిటీ నిర్మాణ టెండర్లు త్వరగా ఖరారు
- విద్యా శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జులై2ప్రజావినికిడి:**పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. విద్యా శాఖపై కమాండ్ కంట్రోల్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున.. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుందని.. అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఇంటర్మీడియట్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం



సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నమూనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. పాఠశాలల నిర్మాణం పక్రియను వేగవంతం చేయాలని , నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున, రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ పక్రియపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల పక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిత, జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
గురువారం 3 జులై 2025

# జర్నలిస్టుల లక్ష్యాలను దెబ్బతీసే కుట్ర..

## •జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై అపోహలు వీడండి..

**◆టిడబ్ల్యూజెఫ్ షాద్ నగర్ డివిజన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరేష్..**

**◆షాద్ నగర్ టిడబ్ల్యూఫ్ నియోజకవర్గ స్థాయి సమావేశం..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
జర్నలిస్టుల సమస్యలపై రాజులేని పోరాటమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అంతిమ లక్ష్యమని,జర్నలిస్టుల మధ్య అగాధం సృష్టించి వృత్తిపరమైన ఇబ్బందులు సృష్టించే కుట్రలు జరుగుతున్నాయని దీనికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డివిజన్ కమిటీ వ్యతిరేకమని షాద్ నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్,కె. నరేష్ లు అన్నారు. బుధవారం నియోజకవర్గ ఫెడరేషన్ కమిటీ సమావేశాన్ని పట్టణంలోని దేవి గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఫెడరేషన్ సీనియర్ నాయకులు లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం,ఇండ్ల స్థలాల సాధన తదితర అంశాలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ, నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు తొలిదశలో పనిచేసిన వారికి మూడు దశాబ్దాల క్రితం మాత్రమే కేటాయించారని, మలిదశ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపులో దాటవేత ధోరణి కొనసాగుతుందన్నారు. మొదటి తరం వారికి ఇక్కడ ఇళ్ల స్థలాలు వచ్చాయని ఆ తర్వాత ఎవరికీ ఇండ్ల స్థలాలు రాలేదని పేర్కొన్నారు. నియోజక వర్గంలో ప్రస్తుతం కొంతమంది జర్నలిస్టులకు ప్రస్తుత ఎమ్మెల్యే ఇళ్ల స్థలాలు ఇచ్చారంటూ తప్పుడు ప్రచారం సాగుతుందని ఇది కేవలం అపోహ మాత్రమే అని అభిప్రాయపడ్డారు. కొందరు కావాలనే ఇలాంటి పుకార్లు సృష్టిస్తున్నారని జర్నలిస్టులు ఆ విషయం గ్రహించాలన్నారు. జర్నలిస్టుల సంఘాల మధ్య ప్రతినిధుల మధ్య తాకులాటలు పెట్టే ప్రయత్నం జరుగుతున్నాయని అలాంటివి ఏమైనా జరిగి ఉంటే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భారీ నిరసన, ఆందోళనకార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జర్నలిస్టుల న్యాయపరమైన డిమాండ్లు సుధీర్ఘంగా ఎదురుచూస్తున్న ఇండ్ల స్థలాల అంశాన్ని గత ప్రభుత్వాలు విస్మరించాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం అధిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తుందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు ప్రజలకు వారదిగా ఉంటూ సమాజంలో నాలుగో స్తంభంగా వెలుగొందుతున్న జర్నలిజంపై కొందరు దాడులకు పాల్పడుతున్నారని, కేసులు నమోదు చేసి భయాందోళనకు గురి చేస్తున్నారని ఇది పత్రిక స్వేచ్ఛకు ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరమని, ఇటువంటి ఘటనలను ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన లక్ష్యంగా ఫెడరేషన్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని సూచించారు.ఇండ్ల సాధన అంశంలో జర్నలిస్టులు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. కొంతమంది జర్నలిస్టులలోని ఐక్యత లోపించే విధంగా అంతర్గత కార్యాచరణ రూపొందించుకుంటున్నారని ఇది జర్నలిస్టు సమాజానికి గొడ్డలి పెట్టు లాంటిదని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని రాఘవేందర్ గౌడ్ సూచించారు. కొంతమంది రాజకీయ పార్టీ నాయకులు మీడియాను టార్గెట్ చేసి వాస్తవాలు బయటికి రాకుండా కుట్రలు చేస్తున్నారని ఆ కుట్రలను త్వరలోనే విఫలం చెందే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డివిజన్ మాజీ అధ్యక్షులు మల్లేష్, కమిటీ ఉపాధ్యక్షులు అలుగొండ శ్రీనివాస్, వెంకటయ్య,సభ్యులు వహీద్,రామకృష్ణ, రమేష్,నరేందర్, ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

### డివిజన్ నూతన అధ్యక్ష కార్యదర్శులకు సత్కారం..

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ షాద్నగర్ డివిజన్ కమిటీ నూతన అధ్యక్ష కార్యదర్శులకు సీనియర్ జర్నలిస్టులు సత్కరించారు.డిజైన్ కమిటీ సమావేశంలో సీనియర్ జర్నలిస్టు లక్కాకుల రమేష్ కుమార్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నరేష్లను శాలువతో పూల మాలలు వేసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, నియోజకవర్గంలో టి డబ్ల్యూ జె ఎఫ్ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. జర్నలిస్టులందరినీ కలుపుకొని పోవాలని సూచించారు.

# మేడ్చల్ జిల్లా ఆవాజ్ నూతన కమిటీ ఎన్నిక

**భారత రాజ్యాంగన్ని కాపాడుకుందాం -ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్బాస్**




**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని షాపూర్ నగర్ లోని సీఐటీయూ కార్యాలయం లో ఆవాజ్ మేడ్చల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్బాస్ పాల్గొని ఆయన మాట్లాడుతూ, మైనార్టీల పేదరికం, నిరక్ష్యరాస్యత, నిరుద్యోగం, వెనుకబాటుతనం వంటి సమస్యలతో పాటు లౌకిక, ప్రజాస్వామ్య పరిరక్షణ,రాజ్యాంగ హక్కుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా విశాల ప్రాతిపదికన పనిచేస్తున్న ఏకైక సంఘం ఆవాజ్. ఆవాజ్ తృతీయ రాష్ట్ర మహాసభలు జూలై 13,14 తేదీలలో గద్వాల పట్టణంలో నిర్వహిస్తున్నాము.ఈ మహాసభలకి అఖిలభారత నాయకత్వం ముఖ్య అతిథులుగా హాజరవుతారు.33 జిల్లాల నుండి 500 మంది ప్రతినిధులు పాల్గొంటారు.దేశంలో రాష్ట్రంలో మైనార్టీల స్థితిగతులపై చర్చించి తీర్మానాలు చేస్తారు. కావున ఈ మహాసభలకు ఆర్థికంగా,హార్దికంగా సహకరించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.దేశంలో మైనార్టీలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిపోయారు. నిరుద్యోగం,పేదరికం, నిరక్షరాస్యతతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇవేమీ పట్టించుకోకుండా మతోన్మాద శక్తులు మైనార్టీలపై అబద్ధాలు, అసత్యాలతో కూడిన వాదనలతో విషపూరితమైన విద్వేష ప్రచారం చేస్తున్నాయి.370 ఆర్టికల్ రద్దు,సిఏఏ, వక్స్ సవరణ చట్టం, త్రిపుల్ తలాక్ క్రిమినలైజేషన్ వంటి చట్టాలు మైనార్టీలను వేధించడం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది.బిజెపి పాలిత రాష్ట్రాల్లో మైనార్టీలపై విచ్చలవిడి దాడులు జరుగుతున్నాయి.
గో రక్షణ పేరుతో మూక దాడులు చేసి 150 మందిని హత్య చేశారు.బుల్డోజర్ లతో మైనారిటీల ఇళ్ళ కూల్చివేత యదేచ్ఛగా సాగుతోంది.ప్రభుత్వ యంత్రాంగాన్ని సైతం మైనార్టీలపై దాడులకు వినియోగించుకుంటున్న సంఘటనలు అనేకం జరుగుతున్నాయి.ఈ మతోన్మాద విష సంస్కృతి క్రమంగా తెలంగాణ రాష్ట్రంలో విస్తరిస్తున్నది. మతోన్మాద శక్తుల విష ప్రచారం తెలంగాణ ప్రజల మనస్సులను కలుషితం చేస్తున్నది. విద్వేష విషబీజాలు ప్రజల మదిలో నాటుతున్నది. వందలసంవత్సరాలుగాఅన్నాతమ్ముల్లాగా కలిసిమెలిసి బతుకుతున్న ప్రజల మధ్య విభజన గీతలు గీస్తున్నది.ఈ నేపథ్యంలో మైనార్టీల వాస్తవ జీవిత పరిస్థితులను తెలంగాణ ప్రజలకి వివరించాలి. మతోన్మాద శక్తులు సృష్టించిన అపోహలు, అపార్థాలని దూరం చేయాలి.మైనార్టీలపై జరుగుతున్న అసత్య, విద్వేష ప్రచారాలను ఎండగడుతూ ప్రజలలో చైతన్యం కలిగించాలి. లౌకికవాదాన్ని, మతసామరస్య విధానాలను ముందుకు తీసుకెల్లాలి,ఆవాజ్ ఈ కృషిని పెద్ద ఎత్తున చేస్తున్నది.అలాగే పేదరికం,నిరుద్యోగం, నిరక్షరాస్యతతో ఇబ్బంది పడుతున్న మైనార్టీలకు రాజ్యాంగ హక్కుల కోసం, ప్రభుత్వం నుండి రావాల్సిన సహాయ, సహకారాల కోసం ఆవాజ్ అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నది. ఈనేపథ్యంలో చారిత్రాత్మకమైన గద్వాల పట్టణంలో రాష్ట్ర 3వ మహాసభలను జూలై 13,14 తేదీలలో నిర్వహిస్తున్నాం.ఈ మహాసభలకు 33 జిల్లాల నుండి 500 మంది జిల్లా స్థాయి నాయకులు ప్రతినిధులుగా హాజరవుతారు. లౌకికవాదం, మతసామరస్యం రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ పై చర్చించి ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలు రూపొందిస్తారు. కావున తమరు పెద్ద మనసుతో ఆర్థికంగా, హార్దికంగా సహకరించి రాష్ట్ర 3వ మహాసభలలో తీర్మాణాలు ప్రవేశపెడుతాం అని అన్నారు.అనంతరం ఆవాజ్ మేడ్చల్ జిల్లా నూతన కమిటీ నీ ప్రకటించారు.జిల్లా అధ్యక్షులు గా ఎండీ ఫయాజ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎండీ గౌస్,కోశాధికారి గా ఎండీ ముక్తార్, ఉపాధ్యక్షులు గా జాకీర్ జిల్లా,అడ్వాజర్ గాఎస్ కె బురాన్,కమిటీ సభ్యులు గా ఎస్కె ఖాలీల్,మాప్ జాన్, ఇస్మాయిల్,ఖాజా షఫీ, ఎస్కె హాసిన్ వొద్దిన్ లను ప్రకటించారు.

## తమ కుమారునికి పునర్జన్మ కల్పించిన శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు

ప్రజావినికిడి, (హైదరాబాద్):


గత సంవత్సరము నుండి తల సేమియా వ్యాధితో బాధపడుతున్న నల్గొండ జిల్లా శివన్నగూడ గ్రామానికి చెందిన బల్లెం ప్రణయ్ వైద్య ఖర్చులను తాను స్వయంగా భరిస్తానని హామీనిచ్చిన కుంభం శ్రీనివాస్ రెడ్డి (ఎన్ఆర్ఐ)ని, ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి.యాదయ్య సమక్షంలో బాధిత కుటుంబ సభ్యులు స్వయంగా హైదరాబాద్ లో కలిసి తమ కుమారున్నిపెద్ద మనసుతో ఆదుకొని పునర్జన్మ కల్పించిన శ్రీనివాస్ రెడ్డికి వారి నివాసంలో కలసి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి చొరవతో ప్రస్తుతం మా కుమారునికి వైద్యం కొనసాగుతుందని వారికి,వారి కుటుంబ సభ్యులకు బాధితుని తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అనంత రామ్ నగర్ నూతన కమిటీని సన్మానించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



**ప్రజావినికిడి,(అంబర్ పేట్) :**అంబర్ పేట్ డివిజన్ అనంతరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని అభినందించి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ సన్మానించారు.కాలనీ ప్రజలు ఇటీవల అనంత రామ్ నగర్ లో నూతన పార్క్ ఏర్పాటు చేయడంతో ఎమ్మెల్యే,కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలిపారు.పార్క్ ఏర్పాటుతో మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడిందని స్థానికులు ఎమ్మెల్యేకు తెలిపారు. అనంత రామ్ నగర్ లో నూతన డ్రైనేజీ పైప్‌లైన్లు,నూతన సామాజిక భవనం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసిందిగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే హార్టికల్చర్ సిబ్బంది శ్రీధర్,లక్ష్మణ్ ని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ రెడ్డి,ఉపాధ్యక్షులు మహిపాల్ గౌడ్,నలిని, ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్,ప్రధాన సలహాదారుడు గోపాల్ గౌడ్,కార్య నిర్వాహక కార్యదర్శులు, బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు ను కలిసిన బిజెపి నాయకులు...



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర రథసారథి రామచంద్ర రావు ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వారితోపాటు రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి నందనమ్ దివాకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి,విగ్నేష్ గాజులరామారం డివిజన్ కర్పొరేటర్ రావుల శేషగిరి రాష్ట్ర నాయకులు శ్యామ్ రావు,సెన్సార్ బోర్డు మెంబర్ నటరాజ్ కొంపల్లి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రాజా రెడ్డి,శివాజీ రాజు, శేఖర్ యాదవ్,రాష్ట్ర యువమోర్చా సోషల్ మీడియా కన్వీనర్ రేవతి రెడ్డి మరియు జిల్లా కౌన్సిల్ సభ్యులు పత్తి సతీష్పులి బలరాం కంది శ్రీనివాస్ జిల్లా నాయకులు డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత పున్నా రెడ్డి జోగిని రాజు మణికంఠ విజేందర్ రాజేష్ చారి తదితరులు పాల్గొనడం జరిగింది.

## నిజాంపేట్ ఇంద్రన్న కాలనీ రాజీవ్ గృహకల్పలో నెలకొన్న సమస్యలను పరిశీలించిన కోలన్ శ్రీనివాస్ రెడ్డి

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**


నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని ఇంద్రన్న కాలనీ మరియు రాజీవ్ గృహకల్ప లో జరుగుతున్న రోడ్లు,డ్రైనేజీల మరమ్మతులు మరియు కాలనీలలో ఉన్న సమస్యలను స్వయంగా తామే వచ్చి పరిశీలించడం జరిగింది.అలాగే సంబంధిత అధికారులతో మాట్లాడి వారితో చర్చించి తగు పరిష్కారాలకు సలహాలు అందజేయడం జరిగింది.కృతజ్ఞతతో ప్రజలు కెఎస్ఆర్ ని శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి,లక్ష్మణ్, రామచంద్రనాయక్, వెంకట్ రెడ్డి,గాలి నాయుడు,మల్లేష్, గట్టయ్య,శివ నాగరాజు యాదవ్, శ్రీను (ప్లంబర్),శీను, రవి,శ్రీరామ్ రెడ్డి, కురమయ్య,పితాని శ్రీనివాసరావు, మహిపాల్,అంజి, కనకరాజు, రామస్వామి,మోహన్ రెడ్డి,నవ్య,సరిత రెడ్డి, సత్యవతి,ధనలక్ష్మి, విజయలక్ష్మి,సరిత, రాధా,విజయ,లక్ష్మి, మాధవి,ఇంద్ర, ఐమది,జార్జి,చారి, సునీల్,భాష, వెంకట్రావు,ఎల్లయ్య, స్వామి,రాందాసు, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కే.పి.వివేకానంద సమక్షంలో రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షుడు ఎత్తారు మారయ్య జన్మదిన వేడుకలు..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు,శ్రమశక్తి అవార్డు గ్రహీత ఎత్తారు మరయ్య పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో స్థానిక నాయకులు,సంఘ ప్రతినిధులు అదేవిధంగా అభిమానుల సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరయ్య కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు."మీ సేవా ప్రయాణం భగవంతుని ఆశీర్వాదంతో,ప్రజల మద్దతుతో మరింత విస్తరించి,సమాజంలో మరింత గుర్తింపు పొందాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూధిమెట్ల సోమేష్ యాదవ్,129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, 126డివిజన్ సీనియర్ నాయకులు వేణు యాదవ్,వార్డు సభ్యులు సిద్ధికి,నిజాంపేట సీనియర్ నాయకులు సాంబశివా రెడ్డి, స్వామి,అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంఘ ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

# సీగాచి ప్రమాదంతోనైనా అధికారులు అలసత్వం వీడాలి..

## సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్..

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** సంగారెడ్డి జిల్లా పాశమైలారం లోని సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడులో 19 మంది కార్మికులు మృతి చెందడం అత్యంత విషాదకరమని, ఇలాంటి దుర్ఘటనలు భవిష్యత్తులో జరగకుండా చూడాలంటే రాష్ట్ర ప్రభుత్వంలోని సీఎం,మంత్రులు పర్యటనలకి పరిమితం కాకుండా అధికారుల్లో ఉన్న అలసత్వాన్ని పారద్రోలి చిత్తశుద్ధితో పని చేయించేలా ప్రణాళికలు రూపొందిస్తే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగవని కావున ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జీడిమెట్ల పారిశ్రామిక వాడలో అనేక పేలుడులు జరిగాయని అందులో కార్మికులు మృతి చెందారని కానీ నాడు మంత్రులు కేవలం ప్రకటనలకే పరిమితమై కనీసం ఆ సంఘటన స్థలాన్ని సందర్శించలేదని, వారికి ఎక్స్గ్రేషియా ప్రకటించలేదని,ఆ పరిశ్రమల యాజమాన్యాలపై తూతూ మంత్రంగానే కేసులు పెట్టారని కానీ నేటి



ప్రభుత్వంలో ముఖ్యమంత్రి మంత్రులు సంఘటన స్థలాన్ని సందర్శించడం బాధితులకు కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించడం మంచి పరిణామంగా భావిస్తూ భవిష్యత్తులో అలాంటివి జరగకుండా పరిశ్రమలపై అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండేలా ఒకవేళ నిబంధనలను అతిక్రమించిన ఆ పరిశ్రమలను,పరిశ్రమ యాజమాన్యాలను కఠినంగా శిక్షించే చట్టాలను తీసుకురావాలని,నేటికీ జీడిమెట్ల గాంధీ నగర్ బాలానగర్ పారిశ్రామిక వాడలలో అనేక పరిశ్రమలు ఎలాంటి అనుమతులు లేకుండా కెమికల్ డబ్బాలను నిల్వ చేస్తున్నాయని అన్నారు. అదేవిధంగా నైపుణ్యం కలవాలకు అధిక వేతనాలు ఇవ్వాల్సి వస్తుందని నిపంతో ఎలాంటి నైపుణ్యం లేని వాళ్లను పనులకు ఉపయోగించుకోవడం మరియు కార్మికుల యొక్క వివరాలను కంపెనీ నిబంధన వారి ప్రకారం ప్రభుత్వానికి ఇవ్వకపోవడం లాంటివి జరుగుతున్నాయని ఇప్పటికైనా ఇలాంటి పరిశ్రమల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీగా మహాసభల్లో వీటిపైన చర్చించి పరిశ్రమలలో ఉన్న లోపాలను తెలుసుకోవడానికి ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తామని అన్నారు.

# నరసింగరావు ఆత్మకు శాంతి కలగాలి..

## వి6 జర్నలిస్ట్ రాజేష్ ను పరామర్శించిన ఎమ్మెల్యే శంకర్..

## దశదినకర్మకు హాజరైన సీనియర్ జర్నలిస్టు నేతలు కేపీ... రాఘవేందర్ గౌడ్..





**ప్రజావినికిడి,(షాద్ నగర్)**
:కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా, వ్యక్తిగా అందరి అభిమానాన్ని చురుకొన్న మంచి మనిషి దివంగత నులి నర్సింగరావు అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. షాద్ నగర్ వి6 రిపోర్టర్ రాజేష్ తండ్రి నూలి నర్సింగ్ రావు దశదినకర్మ స్థానిక రెడ్డి భవనంలో బుధవారం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వి6రాజేష్ తదితర కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.మాజీ జెడ్పిటిసి దామోదర్ రెడ్డి,లింగారెడ్డిగూడెం అశోక్,రాజేందర్ రెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**జర్నలిస్టు కేపీ నివాళి..** ఎలాంటి మచ్చ లేకుండా తన ఉద్యోగ జీవితాన్ని గడిపిన మంచి వ్యక్తి నరసింహారావు అని జర్నలిస్టు కేపీ అన్నారు. జర్నలిస్టులతో కలిసి ఆయన వి6 రాజేష్ తండ్రి నర్సింగరావు దశదినకర్మలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పేదలకు వైద్యం.. ఓ చక్కని సేవ భావం..

## కొందుర్గు ఎస్సై రవీందర్ నాయక్..

## ఉమ్మెంత్యాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం..

## పట్నం మహేందర్ రెడ్డి వైద్య సంస్థల ఆధ్వర్యంలో ఉచిత సేవలు.



**ప్రజావినికిడి,(కొందుర్గు):** పల్లె సీమలో వివిధ సమస్యలతో ఇబ్బందులు పడి నిరుపేదలకు ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం అభినందనీయమని కొందుర్గు ఎస్సై రవీందర్ నాయక్ అన్నారు.కొందుర్గు మండలం ఉమ్మెంత్యాల గ్రామంలో పట్నం మహేందర్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా, వైద్యం అత్యవసరమైన దశలో గ్రామీణ ప్రాంతాలకు అందజేస్తున్న ఈ వైద్య సేవలు కలకాలం గుర్తు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన శిబిరం ద్వారా ఎముకల సమస్యలు,స్త్రీ సంబంధిత సమస్యలు, సాధారణ సమస్యలు, చిన్నారులకు సంబంధించిన వైద్య నిపుణులు ఉచిత పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు.కాంగ్రెస్ సీనియర్ నేత రాయికంటి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ డిప్యూటీ సర్పంచ్ వెంకటరెడ్డి, అనేగళ్ల ఆనంద్, అనంత రెడ్డి, కమ్మదనం నరసింహారెడ్డి, రామచంద్రయ్య, మల్లేష్,పాండు, కమరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగ్స్, పలకలు, మరియు వాటర్ బాటిల్స్ పంపిణి

## పంపిణీ చేసిన జాతీయ మానవ హక్కుల మరియు క్రైమ్ కంట్రోల్ బ్యూరో బృందం

**అందరూ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలి...**

**జాతీయ మానవ హక్కుల క్రైమ్ కంట్రోల్ బోర్డు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్**

**ముఖ్యఅతిథిగా హాజరైన పట్టణ సీఐ పి.విజయకుమార్..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ పట్టణం లో ఉన్న వెంకటేశ్వర కాలనీ లో గల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు జాతీయ మానవ హక్కుల అలాగే క్రైమ్ కంట్రోల్ బోర్డు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత స్కూల్ బ్యాగ్స్, పలకలు అలాగే వాటర్ బాటిల్స్ జాతీయ మానవ హక్కుల అదేవిధంగా క్రైమ్ కంట్రోల్ బోర్డు బృందం పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ టౌన్ సిఐ పి.విజయ్ కుమార్,తెలంగాణ జాతీయ మానవ హక్కుల అలాగే క్రైమ్ కంట్రోల్ బోర్డు అధ్యక్షులు సురేష్ సింగ్ రాజ్ పురోహిత్ మరియు తెలంగాణ రాష్ట్ర లీగల్ అడ్వైజర్ చందాన జైన్, మరియు మహిళా లీగల్ అడివైజర్ దుర్గా దేవి లోథ్,అలాగే ఫరూక్ నగర్ మండల్ ఎంఈఓ మనోహర్, హెడ్ మాస్టర్ శశికళ హాజరయ్యారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ మాట్లాడుతూ, అందరూ మంచి పనులు చేయాలని మన షాద్ నగర్ పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ సేవాభావంతో చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది శ్రీహరి జనరల్ సెక్రటరీ,అదెట్ల శివ సాయి తరుణ్ వైస్ ప్రెసిడెంట్,జి.శ్రీధర్,చిర్ర సందీప్,లింగాల విజయ్ కుమార్, కొవ్వూరి శివ, రావిర్యాల శ్రీధర్ చారి, ఆరె సందీప్,నవీన్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ భారీ సాయం

## ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్ ):** నియోజకవర్గంలోని నందిగామ మండలం వీర్లపల్లి పరిధిలోని అంతిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 3 లక్షల 50 వేల రూపాయలు మంజూరు అయ్యాయి. బుధవారం షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదగా బాధితుడు వెంకట్ రెడ్డి కుమారుడికి ఎల్వోసీ పత్రాన్ని అందజేశారు. ప్రజలకు వైద్య భారం పడకుండా సదరు కుటుంబాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక బాధితులకు పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయ నిధి అందుతుందని అనేక మందికి మెరుగైన వైద్యం లభిస్తుందని ఇది కొండంత భరోసాగా మారిందని పేర్కొన్నారు.

# నిమ్స్ ఆసుపత్రి నందు చికిత్స కై ఎల్వోసీ అందజేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## కొత్తపేట గ్రామానికి చెందిన చెన్నకేశవులుకు 2.50 లక్షల ఎల్వోసీ అందజేత




ప్రజావినికిడి,(షాద్ నగర్): నియోజకవర్గంలోని కేశంపేట్ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన గుండు చెన్నకేశవులు కి నిమ్స్ ఆసుపత్రి నందు చికిత్స కై ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 2 లక్షల 50 వేల రూపాయలు మంజూరు అయ్యాయి. బుధవారం హైదరాబాద్ లో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదగా బాధితుడు చెన్నకేశవులు కుమారుడికి ఎల్వోసీ పత్రాన్ని అందజేశారు. ప్రజలకు వైద్య భారం పడకుండా సదరు కుటుంబాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ తెలిపారు.

# గ్రామస్థాయి నేతలతో రేపు ఖర్గే భేటీ

హైదరాబాద్:స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ సీట్లను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కసరత్తు ప్రారంభించింది. స్థానిక ఎ న్నికల్లో గ్రామ స్థాయి నాయకుల పాత్రే కీలకం కాబట్టి ఈ నెల 4న (శుక్రవారం) హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో గ్రామ స్థాయి నేతల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి పార్టీ రాష్ట్ర నాయకత్వం ముమ్మరంగా ఏర్పాట్లు చేపట్టింది. బుధవారం ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర



వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రభృతులు ఏర్పాట్లను పరిశీలించారు. వర్షం కురిసినా ఇబ్బంది లే కుండా ఏర్పాట్లు చేయిస్తున్నారు. స్టేడియం మధ్యలో గ్రామ స్థాయి నాయకులు కూర్చునే విధంగా, స్టేడియం చుట్టూర ఉండే గ్యాలరీలో సామాన్య కార్యకర్తలు కూర్చునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఇసిజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వైద్యుల దినోత్సవ వేడుకలు..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎసిజి ఫౌండేషన్ వైద్యుల నిస్వార్థ సేవలను స్మరించుకుంటూ ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది.

ఇసిజి ఫౌండేషన్ ప్రధాన సలహాదారుగా ఉన్న డా.లక్ష్మీకాంతం, ఐఎఎస్ (రిటైర్డ్) ముఖ్య అతిథిగా హాజరై, వైద్యులు చేస్తున్న సేవలు, ముఖ్యంగా మానసిక ఆరోగ్యం మరియు కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో వారు చూపిన ధైర్యాన్ని ప్రశంసించారు. డా.మార్కండేయులు (సెక్రటరీ) మాట్లాడుతూ,బుధవారం రోజు పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా మరియు ప్రఖ్యాత వైద్యుడిగా పేరొందిన డా.బిదాన్ చంద్ర రాయ్ జయంతిని గుర్తు చేస్తూ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు చెప్పారు.ఆయన చెట్లను నాటి పర్యావరణ పరిరక్షణలో వైద్యుల పాత్రను వివరించారు.ఈ సందర్భంగా డా. వెంకట్ నోముల రాసిన డా.మార్కండేయుల జీవిత విశేషాల పత్రికను




ముఖ్య అతిథి ఆవిష్కరించారు. అందులో ప్రధాన అంశాలు:154 సార్లు రక్తదానం చేసిన అత్యున్నత రికార్డు..వేల సంఖ్యలో మొక్కలు నాటి పచ్చదనానికి తోడ్పాటు..ఉచిత వైద్య శిబిరాలువివిధ మానవీయ సేవా కార్యక్రమాలుడా.రవీందర్ (అధ్యక్షుడు) మాట్లాడుతూ, "వైద్యుల కర్తవ్యం రోగిని మాన్పడమే కాదు.ప్రకృతిని కూడా కాపాడటం" అని అన్నారు.

ముఖ్య అతిథి పలువురు వైద్యులను సత్కరించారు. కోవిడ్ సమయంలో వైద్యులు ఎదుర్కొన్న శారీరక, మానసిక ఒత్తిడులను, సేవలో ఉన్న వారి త్యాగాలను ఆయన ప్రస్తావిస్తూ ఇసిజి ఫౌండేషన్ సేవలపై అభినందనలు తెలియజేశారు.ప్లాస్టిక్ దౌష్ట్యాన్ని నివారించేందుకు, భారతదేశంలో పచ్చదనం పెంచే లక్ష్యంతో ఇసిజి ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రత్యేకంగా గుర్తింపు పొందాయి.డా.వెంకట్ నోముల మాట్లాడుతూ, మానసిక ఆరోగ్యం, సంపూర్ణ ఆరోగ్యానికి ప్రాధాన్యత అదేవిధంగా దానికి సంబంధించిన అపోహాలు తొలగించాల్సిన అవసరం గురించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డా. సునిత,డా. విద్యాసాగర్,డా.అలీ, డా.ఇరేశ్,డా.ఉమా మహేశ్వరి,డా. రామకృష్ణ, శ్రీ సుధర్శన్ బి ఏ ఆర్ సి శాంతన్ కుమార్ ఐ ఎస్ ఆర్ ఓ అలాగే ఇతర ఇసిజి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 75 సంవత్సరాలుగా వెనుకంజలోనే ఉన్నాం

**ఇప్పుడైనా ముందుకు వచ్చి సామాజికంగా ఆర్థికంగా ఎదగాలి..**

**కాటం భాగ్యలక్ష్మి గౌడ్ ఆధ్వర్యంలో 28వార్డు లో జరిగిన మహిళ కమిటీ ఏర్పాటు..**

**అధ్యక్షురాలుగా అవుసుల రాములమ్మ ప్రధాన కార్యదర్శిగా పల్లాటి లత..**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** 75 సంవత్సరాలుగా వెనుకంజులో ఉన్న మనం ప్రతి ఒక్కరం ఇప్పటికైనా ముందుకు వచ్చి సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని షాద్ నగర్ టౌన్ బీసీ సేన అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి గౌడ్ పిలుపునిచ్చారు. షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో కాటం భాగ్యలక్ష్మి గౌడ్ ఆధ్వర్యంలో బీసీ సేన మహిళ నూతన కమిటీని ఏర్పాటు చేస్తూ అధ్యక్షురాలుగా అవుసుల రాములమ్మ ను,ఉపాధ్యక్షురాలుగా పావని సహస్ర,ప్రధాన కార్యదర్శిగా పల్లాటి లతా, కార్యదర్శిగాభాగ్యమ్మ గౌడ్, కోశాధికారిగా పల్నాటి మధుప్రియ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి మహిళకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సేన నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గువ్వల సాయి రామకృష్ణ చేతుల మీదుగా నియామక పత్రంఅందజేత..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
బహుజన్ సమాజ్ పార్టీ ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బుధవారం రోజు బీఎస్పీ ఎల్బీనగర్ అసెంబ్లీ కాన్స్టెన్సీ అధ్యక్షులు సంపత్ వేముగంటి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా జర్నీ శ్రీనివాస్ కురుమ అదేవిధంగా ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శిగా మొలకలపల్లి కుమార్ ను. గౌరవ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్ అదేవిధంగా రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ బండారి రవికుమార్ ముదిరాజ్ రంగారెడ్డి జిల్లా బివిఎఫ్ కన్వీనర్ దాసరి వినయ్ ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ మంత్రి జగన్ మరో ఇంచార్జ్ గువ్వల సాయి రామకృష్ణ ముదిరాజు చేతుల మీదుగా నియామక పత్రం ఇవ్వడం జరిగింది..



## పధకాల అమలుకు కలెక్టర్లే మార్గదర్శకులు



**పధకాల ఫలితాలు పేదల గుడిసె వరకు చేరాలి..**

**కలెక్టర్లకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన**

**8 జిల్లాల కలెక్టర్లతో సచివాలయంలో సమావేశం..**

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం దార్శనికతతో తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలు,పేదల కలలను సాకారం చేసే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి వాటి ఫలితాలు పేదలకు అందేలా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లపైనే ఉందని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా రూపుదిద్దుకున్న ఈ రెండు పథకాలను విజయవంతంగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్లు నిరంతరం శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు.

బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో నిర్మల్, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్, ములుగు,జయశంకర్ భూపాలపల్లి,భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల,వనపర్తి జిల్లాల కలెక్టర్లతో భూభారతి,ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ, "ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడితే స్వరాష్ట్రంలో పదేళ్లలో ఎదుర్కొన్న భూ సమస్యలకు విముక్తి లభిస్తుందని , సొంతింటి కల నెరవేరుతుందని తెలంగాణ ప్రజానీకం అత్యంత నమ్మకం విశ్వాసంతో మాకు అధికారం అప్పగించారు.వారి నమ్మకాన్ని విశ్వాసాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనల మేరకు రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేలా భూభారతి చట్టానికి, అలాగే ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టాం.

చట్టాన్ని రూపొందించడం ఒక ఎత్తైతే దాన్ని అమలు చేయడం మరో ఎత్తు. ఈ చట్టం ఫలితాలు ప్రతి పేదవానికి అందినప్పుడే చట్టం సార్థకత నెరవేరుతుంది.ఈ చట్టాన్ని క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాల్సిన గురుతరమైన బాధ్యత మీ అందరిపై ఉంది. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వండి. రెవెన్యూ కార్యాలయానికి వచ్చే సామాన్యుడు సైతం సంతోషపడేలా రెవెన్యూ యంత్రాంగం పనిచేయాలి. ఇందిరమ్మ ఇండ్ల విషయానికొస్తే రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నాకూడా దాని ప్రభావం ఇందిరమ్మ ఇండ్లపై పడకుండా ప్రతి సోమవారం నిధులు విడుదల చేస్తున్నాం.మీరు చేయాల్సింది లబ్దిదారుల ఎంపిక, ఇండ్ల మంజూరు, నిర్మాణ పనుల పర్యవేక్షణ.ఈ మూడు అంశాలను పకడ్బందీగా పర్యవేక్షించాలి. క్షేత్రస్థాయిలో పర్యటించి ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించాలి.రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఈ రెండు పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి.అనర్హులని తేలితే ఇంటి నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేయడానికి వెనుకాడ వద్దు. ప్రతి ఇల్లు అర్హులకే అందాలి. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుక అందేలా పర్యవేక్షించాలి అలాగే ఇంటి నిర్మాణానికి అవసరమైన స్టీల్, సిమెంట్ ఇటుకల కోసం మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది, వీలైనంత త్వరితగతిన ఈ కమిటీలు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలి" అని సూచించారు.

## జూలై 9 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి..-సిఐటియు..




**ప్రజావినికిడి,(సైదాబాద్):జూలై 2,**సిఐటియు హైదరాబాద్ సౌత్ జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ వెల్ఫేర్ హైదరాబాద్ సౌత్ జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిటీ ఆధ్వర్యంలో సైదాబాద్ ఆటో కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ రిలీజ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రాన్స్పోర్ట్ రంగం జిల్లా కార్యదర్శి ఎల్ కోటయ్య కన్వీనర్ సహకారకుడు పి దేవయ్య.ఆడెపు కృష్ణ హాజరై మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించడం కోసం ఏ ప్రభుత్వం కూడా ముందుకు రావట్లేదు. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వము ఇటు రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా ఆటో డ్రైవర్లను దోపిడీ చేసే పద్ధతులను అనుసరిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా కార్మికులకు వెల్ఫేర్ బోర్డు తీసుకురావాలని దాంతోపాటు 2019 మోటార్ వెహికల్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని దాంతోపాటు కార్మికులకు రోడ్ సేఫ్టీ బిల్లు ఫోటో చాలన్ పెనాల్టీలను తొలగించాలని కమిటీ డిమాండ్ చేసింది. ముఖ్యంగా జులై 9 వ తారీఖు న జరగబోయే ఆల్ ఇండియా ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో తలపెట్టినటువంటి తొమ్మిదో తారీఖు బందులో ఆటో డ్రైవర్లందరు కూడా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సైదాబాద్ ఆటో కమిటీ నాయకులు ఆడెపు కృష్ణ,ఆవుల,హరి శంకర్, మద్దిమడుగు,వెంకటేష్,విజయ్ కుమార్,మల్లేష్, మహేష్,తిరుమలేష్, స్వరాజ్,జక్కటి రాము,మహేష్, జయశంకర్, వీరస్వామి, కిషన్,తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ మాసం సందర్భంగా గోరింటాకు కార్యక్రమం..



**ప్రజావినికిడి,(కొత్తపేట):**బుధవారం రోజు కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ కార్యాలయంలో, బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా కౌన్సిల్ మెంబర్ కాటా విజయ గౌడ్ ఆధ్వర్యంలో ఆషాఢ మాసం సందర్భంగా గోరింటాకు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళ నాయకులు కొప్పెర శ్యామల, నూకల పద్మ రెడ్డి, పోరెడ్డి కవిత రెడ్డి, రాజేశ్వరి,రజిత, కొత్తపేట డివిజన్ బీజేపీ మహిళా నాయకులు వైజయంతి,లావణ్య, సంగీత,అరుణ, లావణ్య,తదితరులు పాల్గొన్నారు.





## కమ్యూనిటీ హాల్ పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ పవన్..

**ప్రజావినికిడి,(కొత్తపేట):**
బుధవారంరోజు కొత్తపేట డివిజన్ శ్రీ శంకర్ కాలనీలో సోసియేషన్ కమ్యూనిటీ హాల్ పనులకు కాలనీ వాసుల ఆధ్వర్యంలో 25 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొనడం జరిగింది. అనంతరం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ పనులలో నాణ్యత పాటించాలని అన్నారు,మళ్ళీ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా కచ్చితమైన నిర్మాణం చేపట్టేలా చూడాలని కార్పొరేటర్ ఏ ఈ షరీఫ్ ని,వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు క్రిష్ణ , రమేష్ చారి,విద్య సాగర్,నాగేశ్వర్ రావు,రమేష్,భాస్కర్, సంగీత,తదితరులు పాల్గొన్నారు.



## ఎవరు ఎలాంటి ఆందోళనకు గురికోవొద్దు..

**ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..**

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
బుధవారం రోజు బైరామల్ గూడ చెరువు ప్రక్కన నివాసం ఉంటున్న పలువురు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,దాదాపు 30 నుంచి 40 సంవత్సరాలుగా మేము అక్కడ నివాసం ఉంటున్న నేపథ్యంలో మా యొక్క నివాసాలు తీసివేయలని అధికారులు తెలిసిన నేపథ్యంలో మేము మీ దగ్గరకు రావడం అని తెలిపారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీ నివాసాల ముందు ఇంతకుముందే బాక్స్ డ్రైన్స్ కట్టడం జరిగింది అని,ఎవరు ఎలాంటి ఆందోళనకు గురికోవొద్దు అని,నిర్భయంగా ఉండండి అని హామీ ఇచ్చారు.ఏ ఒక్క నివాసాలు తొలగించకుండాఅధికారులతో మాట్లాడి ఎవరికి నష్టం రాకుండా చూసుకునే బాధ్యత తనదని సుధీర్ రెడ్డి తెలిపారు.దానికి బస్తివాసులు సంతోషం వ్యక్తం చేశారు.



## శ్రీఆంజనేయ స్వామి గుడి విగ్రహాన్ని దగ్ధం..



**ప్రజావినికిడి,(వికారాబాద్):**
వికారాబాద్ పట్టణంలోని ఐటిఐ కాలేజ్ లో గల ఆంజనేయ స్వామి గుడి విగ్రహాన్ని దగ్ధం చేసిన గుర్తు తెలియని దుండగులు

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# జిఎస్టీ బాదుడుపై నోరు మెదపని కూటమి నేతలు

**జులై2ప్రజావినికిడి:**

జిఎస్టీ ఏ ముహూర్తాన వచ్చి చేరిందో కానీ ప్రజల నడ్డి విరుస్తోంది. ఎంతగా అంటే ఏది కొన్నా దానిపై అధిక మోతాదులో పన్నులకే సరిపోతోంది. చివరకు మనం ఆరోగ్యం కోసం తీసుకున్న ఇన్సూరెన్స్, సేవింగ్స్ కోసం తీసుకున్న జీవితభీమాలపైనా జిఎస్టీ తప్పడం లేదు. 12 నుంచి 18శాతం ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. ఎన్‌డిఎ కూటమిలో ఉన్న టిడిపి, నితీశ్ కుమార్ పార్టీలతో సహా ఇతర చిల్లర పార్టీలు కూడా దీనిపై మోడీని నిలదీయడం లేదు. ప్రజలు పడుతున్న బాధలకన్నా ఆదాయం సమకూరడమే వారికి ముఖ్యమయ్యింది. ఎందుకంటే జిఎస్టీ ఎంత వసూలు అయితే అందులో సగం రాష్ట్రాలకు వెళుతుంది. దీంతో పెన్షన్లు, కిలో రూపాయి బియ్యం ఇవ్వడం వంటివి అలవాటు చేసుకున్నారు. పెన్షన్ల పంపిణీకి స్వయంగా సిఎం చంద్రబాబు వెళ్లడం, పెద్దపెద్ద మీటింగ్‌లు పెట్టడం, చెక్కులు అందించడం దారుణం కాక మరోటి కాదు. ప్రతినెలా ఇవి ఖాతాల్లో నమోదు అవుతాయి. వీటికోసం హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాలు వేసుకుని వెళ్లి చెక్కులు అందించడం దుబారా ఖర్చు కాక మరోటి కాదు. ఇంతగా దుబారా జరుగుతున్న ఎవ్వరూ నిలదీయడం లేదు. దుబారా పథకాలతో ఓట్లు దండుకునే ఎత్తులు తప్ప రాజకీయ నాయకులకు దేశం, రాష్ట్ర, ప్రజల అభివృద్ధిపై చిత్తశుద్ది లేకుండా పోయింది. దుబారాలపై పరస్పరం విమర్శలు చేసుకోవడం ఫ్యాషన్‌గా మారింది. ఇకపోతే క్వాంటమ్, పోలవరం, అమరావతి గురించి మాట్లాడుతున్న చంద్రబాబు జిఎస్టీ వడ్డింపులపై మాట్లాడడం లేదు. ఎందుకంటే మోడీకి కోపం తెప్పించే ఏ పనీచేయక పోవడమే ఉత్తమమని భావిస్తున్నారు. గతంలో మోడీతో పెట్టుకుని ఐదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న అనుభవం ఉంది. ఇకపోతే తాజా గాణాంకాల మేరకు రాష్ట్రంలో జీఎస్టీ




వసూళ్లు పెరిగాయి. ఈ ఏడాది జూన్‌లో రూ.2,591 కోట్ల నికర జీఎస్టీ వసూలైంది. 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి జూన్ నెలకు ఇదే అత్యధికం. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మొత్తం వసూలైన నికర జీఎస్టీ రూ.8,860 కోట్లు. గతేడాది జూన్‌లో వచ్చిన రూ.3,910 కోట్ల పన్ను ఆదాయం కంటే ఇది 6.58 శాతం ఎక్కువ. ఈ ఏడాది జూన్‌లో ఐజీఎస్టీ సెటిల్మెంట్ రూ.1,365 కోట్లు వచ్చింది. వృత్తి పన్ను రూ.29 కోట్ల నుంచి రూ.49 కోట్లకు పెరిగింది. లిక్కర్‌పై వ్యాట్ రూ.61 కోట్ల నుంచి రూ.86 కోట్లకు, పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ రూ.1,380 కోట్ల నుంచి రూ.1,435 కోట్లకు పెరిగింది. ఇవన్నీ బాబు లాంటి వారికి ఆనందం కలిగించేవే. ఎందుకంటే ఆదాయం వస్తే తమ వాటా కూడా వస్తుందన్న ఆనందం. అందుకే బాబు జిఎస్టీపై నోరు మోఎదపడం లేదు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాట్ స్థానంలో జీఎస్టీ పన్ను విధానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇది ప్రభుత్వానికి ఆదాయం పెరగటానికి తోడ్పడింది. గత పార్లమెంట్ సమావేశాల్లో ఇన్సూరెన్స్‌పై జిఎస్టీ తగ్గించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నిర్మలా సీతారామన్ ఈసడించుకున్నారు. నిజానికి ప్రజల సమస్యలను తెలుసుకునే బదులు ఎదురుదాడి చేశారు. అయితే ప్రస్తుతం మధ్యతరగతి భారతీయులకు అనుగుణంగా పన్ను రేట్లలో తగ్గింపును అందించబోతున్నట్లు వెల్లడైంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం అనేక వస్తువుల ధరలను అధిక జీఎస్టీ బ్రాకెట్ నుంచి తక్కువ పన్నులకు మార్చాలని కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు వెల్లడైంది. ఇదే నిజమైతే దీనిపై చర్చ చేయాలి. ఏయే రంగాల్లో ప్రజలు బాధపడుతున్నారో గుర్తించాలి. రాష్ట్రాల సిఎంలతో చర్చించాలి. అయితే ప్రస్తుతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ఆదాయం కలిగిన ప్రజల కోసం జీఎస్టీ పన్నుల విషయంలో కూడా పెద్ద మార్పులకు కేంద్రం శ్రీకారం చుడుతోందని సమాచారం. దీనికింద 12 శాతం కింద ఉన్న అనేక వస్తువులపై పన్నును 5 శాతానికి తగ్గించనున్నట్లు వెల్లడైంది. నిజంగా ఇలాంటి

ఆలోచన ఉంటే అనేక రంగాలపై పన్ను శాతాన్ని అత్యదికంగా 5శాతానికి తగ్గిస్తే మేలు. ఇకపోతే పన్నుల్లో హేతుబద్దత లేకపోవడం వల్ల చిన్న,మధ్యతరగి ప్రజలు, కంపెనీలు జిఎస్టీ కట్టుకోలేక దివాళా తీస్తున్నారు. వస్తువలపై డబుల్ డబుల్ పన్నులు పడుతున్నాయి. ఉప్పులు, పప్పులపై జిఎస్టీ పడ్డాక కూడా ఇడ్లీ దోశలపై పన్నులు వాయిస్తున్నారు. మధ్యతరగతి ప్రజలు హోటల్‌కు వెళ్లి టిఫిన్ చేయలేని దుస్థితి నెలకొంది.

దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ప్రధాని మోడీ చెబుతున్నట్లుగా 2047 నాటికి దేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే విద్యారంగం, వ్యవసాయరంగం కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. అత్యధిక అక్షరాస్యత వున్న కేరళ తలసరి ఆదాయం దేశంలో మొదటి స్థానంలో వుంది. తర్వాత స్థానాల్లో తమిళనాడు, తెలంగాణ వున్నాయి. బీహార్ తలసరి ఆదాయం అతి తక్కువగా వుండడానికి అక్షరాస్యత కూడా ముఖ్య కారణమన్నారు. ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలన్నింటికి నిధుల కేటాయింపులు తగ్గిపోతున్నాయి. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలను రాజకీయ ప్రచారం కోసం వాడుకుంటున్నారు. ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ సేవలు కుదించుకుపోయాయి. పేద, మధ్య తరగతి వారికి వచ్చే అరకొర ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. వీటిపై పన్నులు అంటే జిఎస్టీ వసూళ్లు దారుణంగా ఉన్నాయి. ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు. పేదరికం లేని సమాజం కోసం ప్రణాళికలు అమలు చేయడం లేదు.

# టిబెట్ బౌద్ధగురువు ఎంపికలో చైనా జోక్యం సహించడం

## తన వారసత్వం కొనసాగాలా లేదా అన్నది ప్రజలే నిర్ణయిస్తారు

### సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దలైలామా

న్యూఢిల్లీ,**జులై2ప్రజావినికిడి:**
టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తాజాగా చైనాకు షాక్ ఇచ్చారు. 15వ దలైలామా ఎంపిక పక్రియ కొనసాగుతుందని.. దానిని నిర్వహించే అధికారం గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని తేల్చిచెప్పారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.తన వారసత్వం కొనసాగాలా, వద్దా అనే విషయాన్ని ప్రజలే నిర్ణయిస్తారని తాను 1969లోనే వెల్లడించినట్లు దలైలామా పేర్కొన్నారు. తాజా అభిప్రాయాల ఆధారంగా గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్ మాత్రమే దలైలామా పునర్జన్మను నిర్ణయిస్తుందని.. ఈ పక్రియలో మరెవరికీ జోక్యం చేసుకొనే అధికారం లేదని తేల్చిచెప్పారు. 2011 సెప్టెంబర్ 24నే తాను టిబెట్ బౌద్ధ మత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో భేటీ నిర్వహించి.. తన వారసుడి ఎంపిక కొనసాగించాలా..? అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. దీనికి అన్నివర్గాల నుంచి సానుకూల స్పందనలు వచ్చాయన్నారు. స్పందించిన వారిలో టిబెట్ మతపెద్దలు, చైనాలోని వారు కూడా ఉన్నట్లు వెల్లడించారు. తన వారసత్వం భవిష్యత్తులో కొనసాగాలని వారంతా కోరుకున్నట్లు తెలిపారు.



చాలా ఏళ్ల క్రితం దలైలామా ఒక దశలో తనతోనే ఈ సంప్రదాయం ముగిసిపోతుందని ఆందోళన చెందారు. కానీ, ఆ తర్వాత తన పునర్జన్మ టిబెట్ బయట జరగొచ్చని చెప్పారు. టిబెట్‌ను గుప్పిట పెట్టుకోవడానికి తమ చెప్పుచేతల్లో ఉండే కీలుబొమ్మను దలైలామా వారసుడిగా ఎంపిక చేయాలని చైనా ఎప్పటినుంచో ఉబలాటపడుతోంది. ఆ ప్రాంతాన్ని 1950లో ఆక్రమించిన చైనా- ఆ తరవాత దాన్ని తన భూభాగంలోకి మార్చేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసింది. ముఖ్యంగా చైనీస్ మూలాలున్న హన్ జాతి ప్రజలు ఇబ్బడిముబ్బడిగా టిబెట్‌లో స్థిరపడేలా చేసింది. ఆక్రమణ తరవాత లక్షల సంఖ్యలో అక్కడి చిన్నారులను దూర ప్రాంతాలకు తరలించి వారికి బ్రెయిన్ వాష్ చేసింది. అక్కడి పీఠభూమిలో విస్తారంగా బొగ్గు, రాగి, క్రోమియం, లిథియం, జింక్, సీసం, బోరాన్ నిక్షేపాలు ఉండడంతో వాటిపైనా చైనా కన్నేసింది. టిబెట్‌పై పట్టు కోసం భవిష్యత్తులో దలైలామా స్థానాన్ని కబ్జా చేయాలని చైనా భావించింది. ఆ స్థానం ఎంపికలో పంచయిన్ లామా పాత్ర చాలా కీలకం. టిబెట్‌లోనే ఉండిపోయిన పంచయిన్ లామా 1989లో అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయనపై విష ప్రయోగం చేశారంటారు. పంచయిన్ లామా వారసుడిగా ఎంపికైన బాలుడిని తన అధీనంలో ఉంచుకొన్నట్లు కొన్నేళ్ల కిందట బీజింగ్ ప్రకటించింది. ఈ ఎత్తుగడలను గ్రహించిన దలైలామా తన పునర్జన్మ టిబెట్ బయట కూడా జరగొచ్చని ప్రకటించారు. దీంతోపాటు వారసుడిని ఎంపిక చేసే పక్రియ కూడా తమదేనని తేల్చిచెప్పారు.

# పైరసీపై సైబర్ క్రైమ్ ఉక్కుపాదం

# : 65 సినిమాలు పైరసీ చేసిన కీలక వ్యక్తి అరెస్ట్!

### కొత్త సినిమాలను పైరసీ చేస్తున్న కిరణ్‌కుమార్ అనే వ్యక్తి అరెస్ట్

### ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించిన సైబర్ క్రైమ్ పోలీసులు

### ఇప్పటివరకు 65 చిత్రాలను పైరసీ చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడి

### గేమ్ ఛేంజర్, కన్నప్ప వంటి భారీ చిత్రాలు సైతం పైరసీకి గురికావడంతో ఉక్కుపాదం



**జులై2ప్రజావినికిడి:**తెలుగు సినీ పరిశ్రమను పట్టి పీడిస్తున్న పైరసీపై సైబర్ క్రైమ్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. విడుదలైన వెంటనే భారీ బడ్జెట్ చిత్రాలను లక్ష్యంగా చేసుకుని పైరసీకి పాల్పడుతున్న ఒక కీలక వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కిరణ్‌కుమార్‌ను బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ప్రాథమిక దర్యాప్తులో ఇతను సుమారు 65 కొత్త సినిమాలను పైరసీ చేసినట్లు గుర్తించారు.కొంతకాలంగా టాలీవుడ్‌లో పైరసీ భూతం మళ్లీ విజృంభిస్తోంది. భారీ అంచనాలతో విడుదలైన 'గేమ్ ఛేంజర్' చిత్రం పైరసీకి గురికావడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. అలాగే, ఇటీవల శ్రీవిష్ణు నటించిన ఒక కొత్త సినిమాతో పాటు, మంచు విష్ణు 'కన్నప్ప' చిత్రం కూడా పైరసీకి గురికావడంతో చిత్ర పరిశ్రమ పెద్దలు అప్రమత్తమయ్యారు. ఈ వరుస సంఘటనలతో రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ పోలీసులు, పైరసీ మూలాలపై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ క్రమంలోనే, సినిమా విడుదలైన మొదటి రోజే పైరసీ కాపీలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్న కిరణ్‌కుమార్‌ను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. భారీ బడ్జెట్ చిత్రాలనే లక్ష్యంగా చేసుకుని ఇతను పైరసీ కార్యకలాపాలు సాగించినట్లు గుర్తించారు.ఎన్నో ఏళ్లుగా సినీ పరిశ్రమకు పైరసీ తీవ్ర నష్టాలను కలిగిస్తోంది. నిర్మాతలు కోట్లాది రూపాయలు వెచ్చించి సినిమాలు తీస్తే, కొందరు వాటిని సులభంగా పైరసీ చేసి ఆన్‌లైన్‌లో ఉంచుతున్నారు. దీనిపై సినీ పెద్దలు ఎప్పటినుంచో పోరాటం చేస్తున్నప్పటికీ, ఈ సమస్య కొనసాగుతూనే ఉంది. కిరణ్‌కుమార్‌ను విచారించడం ద్వారా ఈ నెట్‌వర్క్‌లో ఉన్న మరికొందరిని కూడా అరెస్ట్ చేసే అవకాశం ఉంది.

# కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదు

### వరుస గుడెపోటు మరణాలు

### పరిశోధనల వివరాలు వెల్లడించి ఆరోగ్య మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ,**జులై2ప్రజావినికిడి:**
కరోనా మహమ్మారి తర్వాత దేశంలో ఆకస్మిక మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా 40 ఏళ్ల లోపు వారు కూడా కార్డియాక్ అరెస్ట్‌తో ప్రాణాలు కోల్పోతుండటం కలవరపెడుతోంది. కర్నాటక లోని హసన్ జిల్లాలో వరుస గుండెపోటు మరణాలపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో




ఐసీఎంఆర్, ఎయిమ్స్ వంటి సంస్థలు దీనిపై పరిశోధనలు చేపట్టి కీలక విషయాలు వెల్లడించాయి. ఈ మరణాలకు, కొవిడ్ వ్యాక్సిన్లతోఎలాంటి సంబంధం లేదని తమ అధ్యయనాల్లో తేలినట్లు స్పష్టం చేశాయి. మునుపటి అనారోగ్య సమస్యల ప్రభావమే ఆయా వ్యక్తుల మరణాల్లో కీలక అంశమని పేర్కొన్నాయి. ఈమేరకు అధ్యయనాల నివేదికలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించింది. జన్యుపరమైన సమస్యలు, జీవన శైలి, మునపటి అనారోగ్యాలు.. ఇలా ఏవైనా కావొచ్చు' అని అధ్యయనాల్లో తెలిపాయి. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలే కారణమంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, తప్పుదోవ పట్టించేవేనని పునరుద్ఘాటించాయి. ఆధారాల్లేకుండా చేసే ఇలాంటి ప్రచారాలు వ్యాక్సిన్లపై విశ్వసనీయతను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తంచేశాయి. కొవిడ్ మహమ్మారి సమయంలో ఈ టీకాల వల్లే ఎంతోమంది ప్రాణాలు నిలిచాయని గుర్తుచేశాయి. 18-45 ఏళ్ల వయసు వారిలో ఆకస్మిక మరణాలు సంభవించడంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ), ఎయిమ్స్ పరిశోధనలు చేశాయి. 2023 మే-ఆగస్టు మధ్య 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని పలు ఆసుపత్రుల్లో సర్వే చేశాయి. ఆరోగ్యంగా కన్పించినప్పటికీ 2021 అక్టోబరు నుంచి 2023 మార్చి మధ్య ఉన్నట్టుండి మరణించిన వారి డేటాను పరిశీలించాయి. వీటిని అధ్యయనం చేసిన తర్వాత.. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదని గుర్తించినట్లు ఆయా సంస్థలు వెల్లడించాయి.'భారత్‌లో కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితం, సమర్ధవంతమైనవి. వీటివల్ల దుష్ప్రభావాలు చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే కన్పించాయి. గుండె సంబంధిత ఆకస్మిక మరణాలకు అనేక కారణాలు ఉన్నాయి.

# శ్రీశైలానికి కొనసాగుతున్న వరద ఉధృతి



శ్రీశైలం,**జులై2ప్రజావినికిడి:** శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం కొనసాగుతూనే ఉన్నది. జూరాల నుంచి శ్రీశైలానికి 83.224 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. అదే విధంగా జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా ప్రస్తుతం ప్రస్తుత నీటిమట్టం 875.2 అడుగులు ఉండగా పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215.8 టీఎంసీలు కాగా ప్రస్తుతం 164.7 టీఎంసీలు ఉన్నాయి. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాలో విద్యుదుత్పత్తి కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ ఉత్తత్తి చేసి35,315 క్యూసెక్కులు దిగువన ఉన్న నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.

# ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలి...

## - మండల పార్టీ అధ్యక్షుడు పిలుపు

**అనంతగిరి: జులై2ప్రజావినికిడి:**



ఈనెల 4న హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే సభను విజయవంతం చేయాలని రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి శాసనసభ్యులు పద్మావతి రెడ్డి ఆదేశాలు జారీ చేశారు గ్రామ శాఖ అధ్యక్షులు మొదలు కార్యకర్తలు సీనియర్ నాయకులకు అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామ శాఖ అధ్యక్షులతో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే నేరుగా సమావేశం కావడం దేశంలోని ఇదే మొదటిసారి అని శ్రీనివాస్ రెడ్డి వివరించారు. నాలుగో తారీకు సాయంత్రం మూడు గంటలకల్లా హైదరాబాద్ చేరుకోవాలని చెప్పారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మండల శాఖ అధ్యక్షులు కార్యకర్తలు ఒకరికి మరొకరు సమాచారం చేర వేసుకొని సమన్వయంతో సభకు వచ్చేసి విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ నేతలకు పిలుపునిచ్చారు.

# ఫార్ములా ఈ..కార్ రేస్ కేసు

## అరవింద్ కుమార్‌కు ఏసిబి మరోసారి నోటీసులు



హైదరాబాద్,**జులై2ప్రజావినికిడి:**ఫార్ములా ఈ..కార్ రేస్ కేసులో ఐఏఎస్ అరవింద్ కుమార్‌కు ఏసిబి మరోసారి నోటీసులు జారీ చేసింది. గురువారం ఉదయం 11.30 గంటలకు విచారణకు హాజరు కావాలని ఏసిబి నోటిసుల్లో పేర్కొంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో ఫార్ములా ఈ కార్ రేసింగ్ పోటీలు నిర్వహించిన విషయం తెలిసింది. ఈ ఫార్ములా కార్ రేస్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిధుల చెల్లింపు జరిగిందన్న అభియోగాలపై ఏసిబి కేసు నమోదు చేసింది. ఈ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను ఎ1, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఎ2, హెచ్ఎండిఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డిని ఎ3 నిందితులుగా చేర్చారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఐఏఎస్ అరవింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలను ఇప్పటికే ఏసిబి అధికారులు విచారించారు. కెటిఆర్‌ను ఇటీవల విచారించిన అధికారులు ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో ఐఏఎస్ అరవింద్ కుమార్‌ను విచారించేందుకు నోటిసులు ఇచ్చినట్లు సమాచారం.

# పుష్ప తరహాలో గంధం చెక్కల తరలింపు

## ముఠాను అరెస్ట్ చేసిన ఎస్‌వోటి పోలీసులు

హైదరాబాద్,**జులై2ప్రజావినికిడి:**

శ్రీ గంధం చెక్కలను అక్రమ రవాణా చేస్తున్న ముఠాను మాదాపూర్ ఎస్‌వోటి, చేవెళ్ల పోలీసులు అరెస్ట్ చేశారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని బస్తేపూర్‌లో సోదాలు నిర్వహించిన పోలీసులు వెయ్యి కిలోల శ్రీగంధం చెక్కలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. చెక్కలను తరలిస్తున్న డిసిఎంను సీజ్ చేశారు.మహారాష్ట్ర నుంచి రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం నాగర్‌గూడలోని ఓ పర్ఫ్యూమ్ ఫ్యాక్టరీకి ఈ చెక్కలను తరలిస్తున్నారు. 'పుష్ప' సినిమా తరహాలో డిసిఎంలో చెక్కలను దాచారు. వీటి విలువ రూ.30 లక్షలు ఉంటుందని చేవెళ్ల ఏసిపి కిషన్ తెలిపారు. డిసిఎం డ్రైవర్ అబ్దుల్ అజీజ్, సూపర్‌వైజర్ సోహెబ్, రైతు విజయ్ హనుమంతును పోలీసులు అరెస్ట్ చేశారు. ఫ్యాక్టరీ యజమాని అబ్దుల్ కుర్వి, మేనేజర్ సిద్ధిఖ్ పరారీలో ఉన్నారు. పట్టుకున్న ముగ్గురిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు.. పరారీలో ఉన్నా వాళ్ల కోసం గాలిస్తున్నారు

# 14నుంచి కొత్త రేషన్‌కార్డులు

నల్లగొండ **జులై2ప్రజావినికిడి:**




ఈ నెల 14న సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రా రంభించనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మండల కేం ద్రంలో ఈ కార్యక్రమం ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. నల్లగొండ కలెక్టరేట్ ప్రాంగణంలో బుధవారం జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడు తూ..అర్హులైన లబ్ధిదారుల ధరఖాస్తులన్నింటినీ ఈ నెల 13 వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అర్హులందరికీ తెల్లరేషన్ కార్డుల మంజూరు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని పనిచేస్తోందని అన్నారు. ఎటువంటి వివక్ష లేకుండా అర్హులైన పేదలకు తెల్లరేషన్ కార్డుల మంజూరు ఉంటుందని భరోసా ఇచ్చారు. 2014లో తెలంగాణ ఏర్పాటయ్యే నాటికి 89.73 లక్షల తెల్లరేషన్ కార్డులు ఉండగా పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కేవలం 49 వేల తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేశారని అదీ కూడా ఉప ఎన్నికలు వచ్చినప్పుడు లబ్ధి పొందేందుకు మాత్రమే చేశారని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం లక్షలాది మంది అర్హులైన నిరుపేదలకు కొత్త తెల్లరేషన్ కార్డులు మంజూరు చేయలేక పోయిందని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి వేసిన చారిత్రకపు అడుగు తెల్ల రేషన్ కార్డుల మంజూరు అని అభివర్ణించారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. రాష్ట్ర జనాభాలో 3.10 కోట్ల మందికి అంటే 84 శాతానికి సన్న బియ్యం చేరుతున్నాయని అన్నారు.సాలీనా సన్నబియ్యంపై తమ ప్రభుత్వం రూ.13 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. భూసేకరణ అంశంలో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలని హితవు పలికారు. ఎస్ఎల్‌బిసి పనులను పునః ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపిలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్, శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జైదీర్ రెడ్డి, బాలు నాయక్, వేముల వీరేశం, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం, ఆయా జిల్లా కలెక్టర్లు ఇలా త్రిపాఠి, నందలాల్ తేజస్ పవర్, మంత్రిప్రగడ హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

# విధ్వంసం నుంచి వికాసంవైపు..!

## ఏడాది కాలంగా ఇదే మా పాలసీ: సీఎం చంద్రబాబు

**కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన**

**దేశంలోనే కుప్పాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ**

**ఈ ఏడాదిలోనే కుప్పం చివరి ఆయకట్టుకు హంద్రీనీవా జలాలు**

**స్వర్ణ కుప్పం ప్రాజెక్టు కింద రూ. 1292 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం**

**అభివృద్ధి ద్వారా వచ్చిన ఆదాయంతోనే సంక్షేమం అమలు చేస్తామన్న చంద్రబాబు**

**విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని వెల్లడి**




కుప్పం**జులై2ప్రజావినికిడి:**

తన నియోజకవర్గమైన కుప్పాన్ని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. బుధవారం నాడు కుప్పంలో పర్యటించిన ఆయన, 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టులో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడుతూ, విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని స్పష్టం చేశారు.కుప్పం నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన హంద్రీనీవా నీళ్లను ఈ ఏడాదిలోనే అందిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. రూ. 3,890 కోట్ల వ్యయంతో హంద్రీనీవా పనులను పూర్తి చేసి, నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు పారిస్తామని తెలిపారు. "అభివృద్ధి చేసే వారికే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుంది. అప్పులు తెచ్చి సంక్షేమం చేస్తామనడం సరైన పరిపాలన కాదు," అని ఆయన అన్నారు. అభివృద్ధి ద్వారా ఆదాయాన్ని సృష్టించి, దానిని సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడమే సరైన ఆర్థిక విధానమని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం గత ఏడాదిగా ఇదే పాలసీని అనుసరిస్తోందని వివరించారు.'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టు కింద నియోజకవర్గంలో మొత్తం రూ. 1292 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటికే రూ. 125 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నియోజకవర్గంలోని రహదారులన్నింటినీ సీసీ, బీటీ రోడ్లుగా మార్చనున్నామని, రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రహదారులను నిర్మించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతోనే ఏడాదిగా సుపరిపాలన అందిస్తున్నామని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా మహిళల కోసం 'దీపం 2.0' పథకాన్ని ప్రస్తావించారు. గతంలో తాము ప్రవేశపెట్టిన 'దీపం' పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందిస్తే, ఇప్పుడు 'దీపం 2.0' ద్వారా అర్హులైన మహిళలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చెప్పారు. దీనివల్ల కుప్పం నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలోనూ వంట గ్యాస్ అందుబాటులోకి వచ్చిందని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. సుపరిపాలనలో భాగంగానే ప్రజల ముందుకు వచ్చానని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

# కొండా మురళి వ్యాఖ్యల ఎఫెక్ట్..

## మంత్రి సురేఖ ఎన్నికల ఖర్చుపై ఈసీకి బీజేపీ నేత ఫిర్యాదు

**మంత్రి కొండా సురేఖపై కేంద్ర ఎన్నికల సంఘానికి మరో ఫిర్యాదు**

**ఎన్నికల్లో తప్పుడు అఫిడవిట్ ఇచ్చారని బీజేపీ నేత ప్రదీప్ రావు ఆరోపణ**

**రూ.70 కోట్లు ఖర్చు చేశామన్న కొండా మురళి వ్యాఖ్యలే ఫిర్యాదుకు ఆధారం**

**ఇప్పటికే ఈ విషయంపై ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని**



హైదరాబాద్,**జులై2ప్రజావినికిడి:**

తెలంగాణ రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఎన్నికల వ్యయం విషయంలో కొత్త చిక్కుల్లో పడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిబంధనలకు విరుద్ధంగా భారీగా ఖర్చు చేసి, ఎన్నికల సంఘానికి తప్పుడు అఫిడవిట్ సమర్పించారని ఆరోపిస్తూ బీజేపీ నేత ఎర్రబెల్లి ప్రదీప్ రావు కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీ) ఫిర్యాదు చేశారు.ఇటీవల మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి చేసిన వ్యాఖ్యలే ఈ ఫిర్యాదుకు ప్రధాన కారణంగా నిలిచాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం తాము సుమారు 70 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, ఇందుకోసం తమకున్న 500 ఎకరాల భూమిలో 16 ఎకరాలు అమ్మవలసి వచ్చిందని ఆయన బహిరంగంగా పేర్కొన్నారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఉన్నత వర్గాలతోనే పోటీపడ్డానని, తనకు ఎవరూ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని కూడా ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు ఎన్నికల వ్యయ పరిమితిని మించి ఉన్నాయని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

కొండా మురళి చేసిన ఈ వ్యాఖ్యలను ఆధారంగా చూపుతూ, ప్రదీప్ రావు తన ఫిర్యాదును ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి కొండా సురేఖపై బీజేపీ అభ్యర్థిగా ప్రదీప్ రావు పోటీ చేశారు. ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఖర్చుకు, వాస్తవ ఖర్చుకు పొంతన లేదని ఆయన తన ఫిర్యాదులో ఆరోపించారు.ఈ వ్యవహారంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం ఇది మొదటిసారి కాదు. గతంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కూడా ఇదే అంశంపై ఈసీని ఆశ్రయించారు. ఇప్పుడు బీజేపీ నుంచి కూడా ఫిర్యాదు అందడంతో కొండా సురేఖపై ఒత్తిడి పెరుగుతోంది.

# ఏపీలో లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి..

**రైతులకు అండగా నిలుస్తాం: పవన్ కల్యాణ్**

**లక్ష వ్యవసాయ కుంటలను రైతులకు అందుబాటులోకి తెచ్చామన్న పవన్**

**రైతుల సహకారంతోనే ఇది సాధ్యమయిందని ప్రశంస**

**కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని వ్యాఖ్య**



**జులై2ప్రజావినికిడి:**రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఫామ్ పాండ్స్ (వ్యవసాయ కుంటలు) నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు.ఈ వ్యవసాయ కుంటలు కరవు పరిస్థితుల్లో కూడా రైతులకు ఆసరాగా నిలుస్తాయని పవన్ పేర్కొన్నారు. వీటి నిర్మాణం ద్వారా నిస్సారమైన భూములకు సైతం జీవం పోయవచ్చని, భూగర్భ జలాల మట్టం పెరగడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ ఫామ్ పాండ్స్ వల్ల ఇప్పటివరకు సుమారు 1 టీఎంసీ నీటిని నిల్వ చేసే సామర్థ్యం పెరిగిందని, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ శ్రామికులకు పని కల్పించినట్టు అయిందని ఆయన తెలిపారు.

రైతుల సహకారంతోనే ఈ బృహత్కార్యం సాధ్యమైందని పవన్ అన్నారు. వ్యవసాయ కుంటల ఆవశ్యకతను గ్రహించి, తమ పొలాల్లో వాటిని తవ్వించుకోవడానికి ముందుకు వచ్చిన రైతులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, ఈ యజ్ఞంలో పాలుపంచుకున్న గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి మొదలుకొని క్షేత్రస్థాయి సహాయకుల వరకు సిబ్బందికి, ఉపాధి హామీ కూలీలకు ఆయన పేరుపేరునా అభినందనలు తెలియజేశారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని పవన్ పేర్కొన్నారు. ఇందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేశారు.



# అఖండ 2 కోసం సర్ ప్రైజింగ్ యాక్టర్..!

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం అఖండ 2 సినిమా చేస్తున్నారు. బోయపాటి శ్రీను డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా భారీ అంచనాలతో వస్తుంది. అఖండ సినిమా బ్లాక్ బస్టర్ కాగా దానికి కొనసాగింపుగా అఖండ 2 వస్తుంది. ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్ లో గోపీ ఆచంట, రామ్ ఆచంట భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అఖండ 2 లో కాస్టింగ్ నందమూరి ఫ్యాన్స్ తో పాటుగా ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. సినిమాలో ప్రగ్యా జైశ్వాల్ తో పాటు సంయుక్త మీనన్ కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇక లేటెస్ట్ గా సినిమాలో ఒక ఇంపార్టెంట్ రోల్ లో బాలీవుడ్ నటిని తీసుకుంటున్నట్టు తెలుస్తుంది. బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ నటించిన సూపర్ హిట్ సినిమా భజరంగి భాయిజాన్ సినిమాలో నటించిన చైల్డ్ ఆర్టిస్ట్ హర్షాలి మల్హోత్రా అఖండ 2లో ఛాన్స్ అందుకుంది. సినిమాలో ఒక మంచి పాత్రలో ఆమె నటిస్తుందని తెలుస్తుంది. దీనికి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్ మెంట్ మేకర్స్ ప్రకటించారు. అఖండ 2 లో హర్షాలి జనని అనే పాత్రలో కనిపించనుంది. చైల్డ్ ఆర్టిస్ట్ గా సల్మాన్ తో నటించిన ఆమె ఇప్పుడు అఖండ 2 లో నటించడం మూవీ లవర్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. అఖండ 2 సినిమా పాన్ ఇండియా రిలీజ్ అవుతున్న సందర్భంగా హర్షాలికి ఇది కలిసి వచ్చే పాత్ర అవుతుందని చెప్పొచ్చు. బోయపాటి శ్రీను అఖండ 2 విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వట్లేదు. బాలయ్య బర్త్ డే నాడు రిలీజ్ చేసిన టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాను దసరా కానుకగా సెప్టెంబర్ 25న రిలీజ్ ఫిక్స్ చేశారు. బాలయ్య ఫ్యాన్స్ కి మరోసారి ఐ ఫీస్ట్ అందించేలా అఖండ 2 ఉంటుందని తెలుస్తుంది. ఇక అఖండ 2 కోసం థమన్ మరోసారి డ్యూటీ ఎక్కేశాడని తెలుస్తుంది. సినిమాలో తెర మీద సీన్స్ కి అతను ఇచ్చే బిజిఎం నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుందని తెలుస్తుంది. అఖండ 2 కాస్టింగ్ విషయంలో ఆడియన్స్ ని సినిమాపై మరింత ఆసక్తి పెంచేలా చేస్తుంది. మరి సినిమాపై పెరుగుతున్న ఈ అంచనాలు చూస్తుంటే పాన్ ఇండియా లెవెల్ లో అఖండ 2 సంచలనాలు సృష్టించేలా ఉందని చెప్పొచ్చు.



# కళ్లు చెదిరే విజువల్స్‌తో ప్రోమో

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ హెూంబలే ఫిలిమ్స్%ౌ% క్లీమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి ప్రతిష్టాత్మకమైన, సెన్సేషనల్ వెంచర్ మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ (ఎంసియు) కోసం చేతులు కలిపింది. ఈ విజనరీ యానిమేటెడ్ ఫ్రాంచైజీ విష్ణువు దశ అవతారాల పురాణ గాథకు జీవం పో స్తుంది. ఇది అత్యాధునిక యానిమేషన్, భారతీయ పురాణాల బేస్డ్ కంటెంట్‌లో ఇంతకు ముందు ఎ న్నడూ ప్రయత్నించని సినిమాటిక్ స్కేల్‌తో అల రించబోతోంది.దర్శకుడు అశ్విన్ కుమార్ దర్శ కత్వంలో శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్, చైతన్య దేశాయ్ నిర్మిస్తున్న మహావతార్ నరసింహ, మొదటి భాగం జూలై 25, 2025న ఐదు ప్రధాన భారతీయ భాషలలో అత్యాధునిక 3డి ఫార్మాట్‌లో విడుదల కానుంది. తాజాగా విడుదలైన ప్రోమో ప్రపంచాన్ని గందరగోళంలోకి నెట్టే ప్రమాదం ఉన్న హిరణ్యకశిపుడిని పరిచయం చేస్తుంది. కళ్లు చెదిరే విజువల్స్, అద్భుతమైన సంగీతం, కాలాన్ని ప్రతిధ్వనించే పౌరాణిక వైభవంతో ఈ ప్రోమో అధర్మం రాజ్యమేలుతున్న యుగం యొక్క తీవ్రతను చూపిస్తోంది.

# నటనను వదిలేశానంటూ రూమర్లు

## అలాంటిదేమీ లేదన్న నటి కోమలి ప్రసాద్

లుగు చిత్రసీమలో తనదైన ముద్ర వేసుకుని నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది కోమలి ప్రసాద్. ఇటివల నాని 'హిట్ 3' మూవీలో ముఖ్యపాత్ర పోషించిన ఈ ముద్దుగుమ్మ, త్వరలో 'శశివదనే' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఆమె గురించి కొన్ని అబద్దపు పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. నటనకు గుడ్ బై చెబుతూ డాక్టర్ వృత్తిలోకి మారిపోయింది అని పుకార్లు వినిపించడంతో, కోమలి తానే స్వయంగా స్పందించారు.. 'అందరికీ నమస్కారం. ఇటీవల నా గురించి డాక్టర్‌గా మారిపోయానని, నటనను పూర్తిగా వదిలేశానని కొన్ని అసత్య వార్తలు ప్రచారంలో ఉన్నాయి. కొందరు ప్రముఖ మీడియా సంస్థలు కూడా దీనిని నిజమైందన్నట్లుగా ప్రచారం చేయడం బాధాకరం. ఇది పూర్తిగా అసత్యం. నిజానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సినిమాల్లో నా స్థానం సంపాదించుకున్నాను. ఆ శివుని ఆశీస్సులతో నా నటనా ప్రస్థానం కొనసాగుతోంది. ఈ రకమైన రూమర్లు నాలోను, నా శ్రేయోభిలాషుల్లోను అనవసరంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకూడదని మనస్ఫూర్తి వేడుకుంటున్నాను. అందుకే ఈ పోస్ట్ ద్వారా నిజాన్ని మీ అందరితో పంచుకోవాలనుకున్నాను. నటన నాకు ఒక్క ఉద్యోగం మాత్రమే కాదు.. అది నా జీవన విధానం. చివరి శ్వాస వరకు నేను నటనతోనే జీవించాలనుకుంటున్నాను. ప్రస్తుతం కొత్త స్క్రిప్ట్‌లను ఎంతో జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాను. త్వరలోనే మీ అందరినీ గర్వపడేలా చేసే కొత్త ప్రాజెక్ట్‌ల వివరాలతో మీ ముందుకు వస్తాను. నా ప్రయాణంలో వెన్నెముకలా నిలిచిన నా శ్రేయోభిలాషులకు, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు' అని కోమలి ప్రసాద్ తేల్చిచెప్పింది.



# వార్-2ను తెలుగులో రిలీజ్ చేయనున్న నాగవంశీ



యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ యాక్షన్ మూవీ వార్ 2. బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నాడుఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. ఎన్టీఆర్, హృతిక్ మధ్య వచ్చే యాక్షన్ ఎపిసోడ్స్ ఫ్యాన్స్ కు విజువల్ ఫీస్ట్ ఇస్తాయని యూనిట్ కూడా బలంగా నమ్ముతోంది. యష్ రాజ్ ఫిల్మ్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. ఈ సినిమా తెలుగు రైట్స్ ను సితార ఎంటె÷-టంల్గ÷నమెంట్స్ నాగవంశి సుమారు రూ. 90 కోట్లకు కొనుగులు చేసారు. తెలుగు సినిమా చరిత్రలో ఒక నాన్ తెలుగు సినిమాకు ఈ ధర పలకడం హిస్టరీ. కేవలం ఎన్టీఆర్ నటిస్తుండడంతోనే ఆ రేట్ పలికిందనేది వాస్తవం. అనుగుణంగానే వార్ 2 తెలుగు స్టేట్స్ రిలీజ్ ను అదే స్థాయిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడు నాగవంశీ. ఆగస్టు 14న తెల్లవారు జామున షోస్ వేసేలా ఎ÷-లాన్ చేస్తున్నాడట. ఇప్పటికే అందుకు అందుకోసం థియేటర్స్ తో చర్చలు కూడా చేస్తున్నారట. భారీ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా వస్తున్న వార్ 2 ను తెలుగు రాష్ట్రాల్లో్ మొదటి రోజు బి÷-గగెస్ట్ నంబర్స్ ఉండబోతున్నాయి. అలాగే తమిళ సుపర్ స్టార్ రజనీకాంత్, లోకేష్ కనకరాజ్ కాంబోలో వస్తున్న పాన్ ఇండియా బి÷-గగెస్ట్ మల్టీస్టారర్ కూలీతో పోటీగా రిలీజ్ అవుతుంది వార్ 2.




# శృతితో విభేదాలు లేవు

## -అడివి శేష్



టాలీవుడ్ హీరో అడివి శేష్ నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'డెకాయిట్' సినిమా నుంచి శృతిహాసన్ తప్పుకోవడంపై వస్తున్న వదంతులకు ఆయన స్వయంగా తెరదించారు. చిత్ర బృందంతో విభేదాల కారణంగానే శృతి ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని అడివి శేష్ స్పష్టం చేశారు. కేవలం డేట్ల సర్దుబాటు సమస్య వల్లే ఈ మార్పు జరిగిందని ఆయన వివరించారు.ఈ విషయంపై అడివి శేష్ మాట్లాడుతూ, "శృతి హాసన్ మరో ప్రతిష్ఠాత్మక చిత్రం 'కూలీ'లో నటిస్తుండటంతో మా సినిమాకు డేట్స్ కేటాయించడంలో ఇబ్బందులు తలెత్తాయి. రెండు సినిమాల షూటింగ్స్ ఒకేసారి రావడంతో ఆమె 'డెకాయిట్'కు పూర్తిస్థాయిలో సమయం ఇవ్వలేకపోయారు. అందుకే పరస్పర అంగీకారంతోనే ఆమె ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారు. మా మధ్య ఎలాంటి గొడవలు గానీ, మనస్పర్థలు గానీ లేవు" అని తేల్చిచెప్పారు. ఈ ప్రకటనతో గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ఊహాగానాలకు ముగింపు పలికినట్లయింది.షేనియల్ డియో దర్శకత్వంలో 'డెకాయిట్' సినిమా ఒక ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. మొదట ఈ చిత్రంలో అడివి శేష్ సరసన శృతి హాసన్‌ను కథానాయికగా ఎంపిక చేసి, కొంత భాగం చిత్రీకరణ కూడా జరిపారు. అయితే అనూహ్యంగా ఆమె తప్పుకోవడంతో, ఆమె స్థానంలో ప్రముఖ నటి మృణాల్ ఠాకూర్‌ను తీసుకున్నారు.ప్రస్తుతం ఈ చిత్రంలో అడివి శేష్, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ తెరపై ఎలా ఉండబోతుందనే దానిపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అడివి శేష్ తన గత చిత్రాల మాదిరిగానే ఈ సినిమాతో కూడా ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613